వాహినీ వారి

# మల్లీశ్వరి

## సినిమా నవల






బి.ఎన్.రెడ్డి శతజయంతి
(16.11.2008)
సందర్భంగా విడుదల చేసిన
తపాళా బిళ్ల మరియు
ఫస్ట్ డే కవర్







రవీంద్రభారతిలో జరిగిన బి.ఎన్.రెడ్డి శతజయంతి సభలో 'మల్లీశ్వరి - సినిమా నవల' పుస్తకావిష్కరణ
శ్రీమతి లతా రెడ్డి, శ్రీ కె.వి. వరప్రసాదరెడ్డి, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు,
శ్రీ శ్యామ్ బెనగల్, శ్రీ విశ్వనాథ రెడ్డి, శ్రీ విజయచంద్రు

# మల్లీశ్వరి

## సినిమా నవల


డిసెంబరు
20వ తేదిన
విడుదల...
సంగీత శిల్ప సాహిత్య నృత్య సరసవినోదాలతో
మనస్సు వికసింపజేయు మధుర ప్రణయగాథ
వాహినీవారి
మల్లీశ్వరి
భానుమతి · రామారావు
నిర్మాత-దర్శకుడు-బి.యన్.రెడ్డి




నవలా రూపం

**రావి కొండలరావు**

ప్రచురణ

**ఆర్కే బుక్స్**

**క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్**

1-8-725/A/1, 103C,
బాలాజి భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,
నల్లకుంట, హైదరాబాద్-500044.
ఫోన్ : 98480 65658, 98485 06964.

502, సన్నీ రెసిడెన్సీ,
165, మోతి నగర్,
హైదరాబాద్ – 500 018.
ఫోన్ : 2383 0137

# మల్లీశ్వరి
**సినిమా నవల**

ఈ పుస్తక ప్రచురణ : జనవరి 1999

రెండవ ప్రచురణ : ఆగస్టు 2000

మూడవ ప్రచురణ : బి.ఎన్.రెడ్డి శతజయంతి సందర్భం

**వెల :** రూ. **100/-**
$ **10**

**పుస్తక రూపకల్పన :**
**క్రియేటివ్ లింక్స్**
1-8-725/A/1, 103C, బాలాజి భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,
నల్లకుంట, హైదరాబాద్-500044.
ఫోన్ : 98485 06964, 98480 65658.

**ముద్రణ :**
**రమణ ప్రింటర్స్,** విద్యానగర్, హైదరాబాద్.

**ఈ పుస్తకం ప్రతులకు :**
**విశాలాంధ్ర బుక్ హౌస్,** అబిడ్స్, హైదరాబాద్. ఫోన్ : 2474 4580 ; మరియు అన్ని శాఖలు
**ఇంకా ప్రముఖ పుస్తక విక్రయకేంద్రాలలో.**

శత జయంతి

16.11.2008



# బి.యన్.రెడ్డి

(16.11.1908 - 8.11.1977)

## కృతజ్ఞతలు

'మల్లీశ్వరి' నవలారూపంలో
'విజయచిత్ర' పత్రికలో సీరియల్‌గా వచ్చింది.
దాన్ని పుస్తకరూపంలో వెలువరించడానికి
అనుమతి ఇచ్చిన చందమామ పబ్లికేషన్స్ అధినేత

**శ్రీ బి. విశ్వనాథ రెడ్డికి**
**వాహిని సంస్థ వారికీ**

పుస్తకంలో ప్రచురించిన కొన్ని ఛాయాచిత్రాలు అందజేసిన
సంజయ్ కిషోర్, రవిచంద్రన్, సహకారం అందించిన
డా॥ పి.దక్షిణామూర్తి, జె.మధుసూదన శర్మ, పి.రమేష్ గార్లకు కృతజ్ఞతలు.

వాహినీ సంస్థ విశిష్టమైన కళాత్మక చిత్రం తియ్యాలన్న తలంపుతో నిర్దిష్టంగా నిర్మించిన 'మల్లీశ్వరి' 20-12-1951న విడుదలైంది. ఎంతకాలంగానో అటువంటి చిత్రం నిర్మించాలన్న సుప్రసిద్ధ చలన చిత్రకారుడు బి.ఎన్.రెడ్డి ఆశయం సిద్ధించింది. చలనచిత్ర కళ లన్నింటినీ సమన్వయపరచి సర్వ కళామయ చిత్రంగా 'మల్లీశ్వరి' భాసించి, మనసున మల్లెల మాలలూగించి కన్నుల వెన్నెల డోలలూగించింది. కళారాధకులు, చలనచిత్ర విమర్శకులూ, విద్యాధికులూ, మేధావులూ 'క్లాసిక్' చిత్రంగా 'మల్లీశ్వరి'ని అభివర్ణించి శ్లాఘించారు. నటన, సంగీత సాహిత్యాలు, కళ, నాట్యాలూ మొదలైన అన్ని శాఖలూ వైశిష్ట్యంగా, వైవిధ్యంగా ఉన్నత ప్రమాణాల్లో వున్నాయన్న సత్కీర్తితో 'మల్లీశ్వరి' తెలుగు తెరను అలరించింది. దక్షిణాది భాషలవారే కాకుండా, ఉత్తర భాషల వారూ వీక్షించి మధుర మనోహర ప్రణయ దృశ్యకావ్యంగా ప్రశంసించారు. తెలుగు సినిమా గర్వించదగ్గ చిత్రాలలో ఒక మహత్తర చిత్రంగా కొనియాడబడిన "మల్లీశ్వరి" సంభాషణలు, పాటలతో నవలారూపంలో 'విజయచిత్ర'లో ప్రచురిస్తే అశేష అభిమానులు ఆదరించి, ఆనందించారు. అటు తర్వాత మరిన్ని విశేషాలు, చిత్రాలతో పుస్తకరూపంలో వస్తే బాగుంటుందన్న పెద్దల సలహాతో 'మాయాబజార్' నవలారూపం కూడా కలిపి, 1999లో వెలువరించడం జరిగింది. 2000 సంవత్సరం ఆగస్టు నెలలోనే రెండో ముద్రణ విడుదలైంది. 'మాయాబజార్' స్వర్ణోత్సవం సందర్భంగా, 'మాయాబజార్'ని విడిగా ప్రచురించాము. ఇప్పుడు శ్రీ బి.ఎన్.రెడ్డి 'శత జయంతి' సందర్భంగా 'మల్లీశ్వరి'ని కూడా ప్రచురిస్తే సముచితంగా వుంటుందని, అభిమానులు సూచించడం వల్ల మరిన్ని విశేషాలు కలిపి- 'మల్లీశ్వరి'ని ఇప్పుడు వెలువరిస్తున్నాము. నాటితరం వారితో పాటు, నేటి తరం వారిని కూడా 'మల్లీశ్వరి' చైతన్యపరచి ఆనందింపజేస్తుందని విశ్వసిస్తునాము.

**- రావి కొండలరావు**

# ముందుమాట

శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రిగారన్నట్లు తెలుగు వారి ఇలవేలుపు సిగపాయ చేనంది చిడిముడి చేసే దివ్యమందహాసుడు; తిరుమలగిరివాసుడు. ఆంధ్రులకు చారిత్రాత్మక వ్యక్తులలో మహితాత్ముడు, మహోన్నతుడు శ్రీకృష్ణదేవరాయలు. అలాగే తెనుగువారి కళలెరిగిన వారికి, తెలుగు సినిమాలు చూసేవారికి "మల్లీశ్వరి" ఒక భవ్యానుభవం.

ఈ పరమపదం ఏ పూజ వలన సిద్ధించింది? సాహిత్యారాధన వలనా? నటనాభిషేకం వలనా? పాటల నోములతోనా? దర్శకత్వార్చనతోనా? కారణమే నాట్య నీరాజనం? ఏ కళాచందన చర్చ!

ఏ ఒక్కటీ కాదు. హృదయానికి హత్తుకొనే కథ, కథనం. మల్లెపూరేకు బరువుతూగినా, అవసరాన మొగలి ఆకులా కోయగల మాటా, పాటా. నవభావాలను నవరసాలుగా చూపించిన నాట్య సంవిధానం. సన్నివేశానికి తగిన ధూపమైన సంగీతం. సాంబ్రాణి పరిమళంలా జ్ఞాపకాలలో పరివ్యాపించే సంగీతం. సంవత్సరాలు జరిగినా పట్టు సడలించని సంగీతం. సాధారణమనిపించక, సహజమనిపించే నటన. సాత్త్వికమైన నటన. ఆ కాలాన్ని, ఆ ప్రాంతాన్ని, ఆ జీవన విధానాన్ని కళ్లముందు నిలబెట్టే కళా దర్శకత్వం. నలుపు తెలుపుల్లో వెలుగు నీడలను చిత్రకారుని రంగుల్లా చూపిన ఛాయాగ్రహణం. గుళ్లలో పావురాల కువకువలూ, పాడుబడిన సత్రాల్లో వలిపిరీ, తుంపర చినుకు పుణుకులూ, గుండెల్లోని వెక్కిళ్లూ, చూపులలోని కన్నీళ్లూ, కలవరమూ, ఎదురుచూపుల్లోని సంకోచమూ, ఆనందమూ, మంగళ తూర్యారవాలూ, తెగించిన బావ పట్టుబడిపోతాడేమో నన్న భయంతో గుండె చేసే చప్పుళ్లూ, యింటివైపు పరుగులెత్తే పొగరుబోతు గిత్తల మెడగంటల సవ్వళ్లూ చెవులకు కట్టి మనసులో నిల్పిన శబ్దగ్రహణమూ.

ఆంధ్రుని హృదయంలో "మల్లీశ్వరి" అధిష్టించిన సింహాసనానికి పైవన్నీ కారణాలే కాబట్టి "మల్లీశ్వరి" సినిమా నవలను నలభై యేళ్ల తరువాత తీసుకువచ్చే యీ ప్రయత్నం. విజయచిత్రలో ధారావాహికంగా వచ్చినప్పుడు వేలాది పాఠకులు చదివినదే. అయినా పుస్తకరూపంలో తేవడంలో ఒక పరమార్థమున్నది.

"మల్లీశ్వరి" గొప్పతనం తెలుసుకోవడానికి ఆ చిత్రం చూడటం ముఖ్యం . తెరమీద కాకపోయినా యింట్లో, విరివిగా విడియో సౌకర్యాలున్న యీ రోజుల్లో అదేమంత కష్టంకాదు. అయితే సినిమా దర్శకుడు నిర్ణయించిన 'వడి' తోనే నడుస్తుంది. నింపాదిగా

నడపలేము. సినిమా నవల అలా కాదు; కావలసిన భాగం కావలసినన్ని మార్లు అవసరానికి తగిన పద్ధతిలో చదువుకోగలం. ఆ స్మృతులను మళ్లీ మళ్లీ నెమరు వేసుకుని దాని రసం తిరిగి తిరిగి ఆస్వాదించగలం. పుస్తకం అందుబాటులో ఉన్నట్లు వీడియో ఉండదు. వీడియోకున్న దృశ్యగుణం పుస్తకానికి లేదు. కాని రెండు మూడు మార్లు సినిమా చూసుకున్న తరువాత నవల చదువుతుంటే మన జ్ఞాపకాలే మనోయవనికపై ఆ చిత్రాన్ని ప్రదర్శింపచేస్తాయి.

భారతదేశంలో యిన్ని సినిమాలు వచ్చినా, తెలుగులో యిన్ని సినిమాలు తీయబడినా వాటి డాక్యుమెంటేషన్ (విషయ సమీకరణ) గురించి ఎవరూ మొదట్లో పట్టించుకోలేదు. ఇటీవలి కాలంలో తెలుగులోనూ, ఆంగ్లంలోనూ రకరకాల పుస్తకాలు - ఎన్‌సైక్లోపీడియాల నుంచి ఆత్మకథలూ, కళాకారుల జీవితాలూ, అలనాటి చిత్రాల కొలుపులూ - వచ్చినా వాటిలో వాస్తవాలకంటె కల్పనలూ, ఉన్నదానికంటే ఊహా గానాలూ, కథలు చెప్పడంలో కకావికలూ పలికి చదువరినీ, ప్రేక్షకుడినీ, సినిమా అభిమానినీ, పరిశోధకునీ వెతలు పెట్టే కట్టుకథలైనవి. అన్నీనా అని అడిగితే కబళం అన్నాన్ని తినరానిదిగా చేయడానికి అయిదు బెడ్డలూ పదిరాళ్లూ చాలవూ?

సమగ్రత, నిర్దుష్టత అన్నవి అన్ని వేళలా అందరికీ సాధ్యంకావు. నిజం. ఈ ప్రయత్నంలోనూ లోపాలుండవచ్చు. "మల్లీశ్వరి"లోనూ ఉన్నవి (ఒకటి 'మనసున మల్లెలు' దృశ్యంలో ఎన్నిజాములు గడిచినా చంద్రుడొకడే చోట ఉండటం). ఉన్నవి చంద్రుని కళంకమాత్రంగానే, వెన్నెల తగ్గించని మోతాదులోనే ఉన్నవని నమ్మకం, ఆశయం.

"మల్లీశ్వరి" కథ మూలం ఎక్కడిదని ఆలోచించాలి. చిత్రం క్రెడిట్స్‌లో, పాటల పుస్తకంలో, ఆనాడు పాత్రికేయులతో బి.ఎన్.రెడ్డి జరిపిన సమావేశాలలో దీని గురించి ఏ వివరమూ యివ్వబడలేదు. 1964లో ప్రచురింపబడిన బుచ్చిబాబు నాటికలన్న పుస్తకంలో (విశ్వవాణి పబ్లికేషన్స్, విజయవాడ - 520 002; రూ. 2.50లు) నాలుగింటిలో మొదట యివ్వబడిన 'రాయలవారి కరుణకృత్య'మనే నాటికకు పరిచయంగా ఇలా అన్నారు "ఈ నాటికలో యితివృత్తానికి మల్లీశ్వరి యితివృత్తానికి కొన్ని పోలికలు కనబడవచ్చు. ఈ నాటిక 'భారతి'లో ప్రచురింపబడిన ఏడెనిమిది సంవత్సరాలకా చిత్రం విడుదలైందని పాఠకులు గుర్తుంచుకుంటే చాలు!"

ఈ విషయం రాండార్ గై ఏళ్ల తరువాత బి.ఎన్. గురించి వ్రాసిన మోనోగ్రాఫ్ (నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా, 1985, రూ. 30.00లు)లో ప్రస్తావించారు. కాని బి.ఎన్. దాని గురించి ఏమని వ్యాఖ్యానించారో దాఖలా లేదు.

మరొక చిన్న పిట్ట కథ. మద్రాసులో అనుకొంటాను ఒక యిరవైఏళ్ల క్రితం విజయనగరం వాస్తవ్యులు కుమ్మరి మాస్టారు 'మల్లీశ్వరి' కథ చెప్పారు. అందులో 'పిలిచిన బిగువటరా' పాటనొక్కదానినే పాడారు. తరువాత వెళ్లి అడిగితే - తక్కినవి పాడలేదేమన్న ధ్వనితో - 'అంతకు ముందున్న కథే కదా!' అన్నారు. దీని బట్టి నాకర్థమైనదేమిటంటే, సినిమాకు పూర్వం, బహుశః బుచ్చిబాబు నాటికకు పూర్వం యీ ప్రధానాంశం - శిల్పి ప్రేయసి రాయలవారి కొలువుకి పిలువబడటం, దొంగతనంగా యిద్దరూ కలుసుకొని పట్టుబడటం - 'కళాప్రియులూ కరుణా సముద్రులూ అయిన రాయలవారి వాళ్లను క్షమించి వదిలివేయడం' ప్రజలలో ఉందని తెలుస్తున్నది.

ఎలా? ఎక్కడ !! ఇవి యీ రెండు కథల గురించి పరిశోధనాంశాలే. ఒకటి మాత్రం చరిత్రకారులు సూత్రప్రాయంగా అంగీకరించిందే. అందమైన అమ్మాయిలను తమ ఆటవస్తువులుగా తెప్పించుకొని జనానాలలో జాగ్రత్త చేయడం ఎందరో రాజులు చేసిందే. ఇలా కృష్ణదేవరాయల గురించి చూపడం బాగుండదని చేయవలసిన మార్పు చేశారు.

ఇదంతా చెప్పడానికి కారణమొక్కటే. కాదేదీ పరిశోధన కనర్హం. ముఖ్యంగా యిలాటి చిత్రాల మూలాలు తెలుసుకోవడం ఒక విధంగా చరిత్రాధ్యయనం చేయడమే.

శ్రీ రావి కొండలరావు రా.కు.మారుడుగా, నాటక కర్త - ప్రయోక్త - నటునిగా, పాత విషయాలను ఒళ్లు దగ్గర పెట్టుకొని తిరిగితోడే ఫిలిం జర్నలిస్టుగా, సినిమా సంభాషణల రచయితగా, స్నేహితునిగా నాకు తెలుసు. ఆయన నాటకాలలో నేను ఒకటిన్నర నిమిషాల వేషాల్లో నటించినప్పటి నుంచీ ఆయన కార్యతత్పరతంటే నాకు గౌరవం, అభిమానం. బహుశా అంతర్గతంగా పింగళి మాటల్లో కించి దీసునసూయలు కూడా!

ఈ పని జరుగుతున్నదంటే ఎంతో సంతోషించాను. ఇది యింతటితో ఆగకూడదు. విజయచిత్రలో వచ్చిన నవలీకరణలన్నీ యిలా పుస్తకాలుగా రావాలి. తెలుగు సినిమా చరిత్ర యీ మేరకింకా పటిష్టం కావాలి. ఆ చిత్రరాజాల్లో ఉన్న గుణరాసి తెలుగు తెలిసిన వారందరికీ చేతికందే చేమంతి, దిండుప్రక్క మల్లెచెండూ, ప్రియదూతిక తెచ్చిన కప్పుర విడెమూ కావాలి.

ఇలాగే "రేచుక్కా" "రాజునందినీ" "చిరంజీవులూ" రావి కొండలరావు తెస్తే అటు తెలుగు సినిమా సాహిత్యానికి మకుటాభిషేకమూ నాకు కనకాభిషేకమూ! త్వరలోనే ఆరోజు రావాలి. రప్పించేవారు మీరే! కొని చదివేవారు!!

**వి.ఏ.కె. రంగారావు**

రామమహల్, 18, పైక్రాఫ్ట్స్ గార్డెన్స్, మద్రాసు - 600006, ఫోన్ : 28278308, 28 డిసెంబరు 1998

# సాంకేతిక వర్గం

| | | |
|---|---|---|
| రచన | : | దేవులపల్లి కృష్ణశాస్త్రి |
| సంగీతం | : | యస్. రాజేశ్వరరావు, అద్దేపల్లి రామారావు |
| ఛాయాగ్రహణం | : | ఆది యమ్. ఇరానీ<br>బి.ఎన్. కొండారెడ్డి |
| కళ | : | ఎ.కె.శేఖర్ |
| నృత్యం | : | పసుమర్తి కృష్ణమూర్తి |
| శబ్దగ్రహణం | : | ఎ. కృష్ణన్, పి.వి.కోటీశ్వరరావు |
| కూర్పు | : | హెచ్.ఆర్.నారాయణ, వాసు |
| మేకప్ | : | హరిబాబు, పీతాంబరం |
| ప్రాసెసింగ్ | : | యన్.సి.సెన్‌గుప్త |
| సెట్టింగులు | : | గోవిందస్వామి, కుప్పుస్వామి |
| మోల్డింగ్ | : | పకీర్‌స్వామి, గోపాల్, తనికాచలం, వేలుస్వామి |
| బ్యాక్‌గ్రౌండ్ పెయింటింగ్స్ | : | ముత్తు, మూర్తి |
| దుస్తులు | : | యం.జి.నాయుడు |
| ఆభరణాలు | : | కె.జయరాం |
| నిశ్చల ఛాయాగ్రాహకులు | : | జైహింద్ సత్యం |
| ఆర్టు అసిస్టెంటు | : | తోట |
| కెమెరా అసిస్టెంట్సు | : | యస్.రాజామణి, యం.కె.రాజు |
| సౌండు అసిస్టెంట్సు | : | టి.యస్.కృష్ణన్, వి.పార్థసారథి |
| ప్రాసెసింగ్ | : | త్యాగరాజన్, యస్.వి.వెంకట్రామన్,<br>యస్.రంగనాథన్ |
| నిర్మాణ సారథ్యం | : | వేణునాథ్<br>సి.నాగేశ్వరరావు |
| సహకార దర్శకత్వం | : | సి. నాగేశ్వరరావు |

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాణం : బి.ఎన్.రెడ్డి

# పాత్రలు - పాత్రధారులు

| | | |
|---|---|---|
| మల్లమ్మ | : | భానుమతి |
| నాగరాజు | : | యన్.టి.రామారావు |
| కృష్ణదేవరాయలు | : | శ్రీవత్స |
| నారప్ప | : | దొరస్వామి |
| హనుమంతప్ప | : | వంగర |
| పూజారి | : | సి.నాగేశ్వరరావు |
| ఆస్థానకవి | : | న్యాపతి రాఘవరావు |
| శిల్పాచారి | : | మోపర్రు దాసు |
| అధికారి | : | కె.వి. సుబ్బారావు |
| ఫర్మానా ఉద్యోగి | : | సుబ్రహ్మణ్య చౌదరి |
| చిన్న నాగరాజు | : | వెంకటరమణ |

దళాధిపతులు : లక్ష్మయ్య, మహంకాళి వెంకయ్య, నాగేశ్వరరావు

| | | |
|---|---|---|
| తిరుమలదేవి | : | కుమారి |
| నాగమ్మ | : | ఋష్యేంద్రమణి |
| జలజ | : | టి.జి. కమలాదేవి |
| గోవిందమ్మ | : | వెంకుమాంబ |
| బసక్క | : | సురభి కమలాబాయి |
| రామక్క | : | గంగారత్నం |
| చిన్న మల్లీశ్వరి | : | మల్లిక |

## అంతఃపుర స్త్రీలు

కుమారి వసంత, వసుంధర, అనసూయ,
రమాదేవి, సరోజ, శాంత, కృష్ణవేణి, లీల,
సుందరి, రాజాయి, మాలతి, తిలకం, మీరా తదితరులు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Malleeswari+Cinema+Navala**

* * *